NANDHA GOKULAM
Life School




Promoted By:

VISHWA SAMUDRA
CHALLENGE IT. CHANGE IT.

VISHWA SAMUDRA

CHALLENGE IT. CHANGE IT.

విశ్వసముద్ర గ్రూప్ – భారతదేశంలో పేరొందిన బహుముఖ వ్యాపార సంస్థ. సంస్థ ప్రధాన కార్యాలయం హైదరాబాదులో ఉంది. కృష్ణపట్టణం పోర్ట్‌లో ప్రారంభమైన ఈ సంస్థ అత్యంత వేగంగా ఎదుగుతూ ఇప్పటికి **25** రకాల వ్యాపార విభాగాలతో భారతదేశమంతటా వ్యాపించింది. అంతేకాకుండా సింగపూర్, గయానా, మాల్దీవులు, అమెరికా, యు.ఎ.ఇ., ఫ్రాన్స్, జర్మనీ మొదలైన దేశాలకు కూడా విస్తరించి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇంజనీరింగ్, కన్‌స్ట్రక్షన్స్, లాజిస్టిక్స్, షిప్పింగ్ సర్వీసెస్, మారిటైమ్ సర్వీసెస్, మ్యానుఫ్యాక్చరింగ్, కమోడిటీ ట్రేడింగ్, సెక్యూరిటీ సర్వీసెస్, పోర్ట్ ఆపరేషన్స్, రియల్ ఎస్టేట్ రంగాలలో తనదైన ముద్రను చాటుకుంది.

భారతదేశంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న సంస్థలలో విశ్వసముద్ర గ్రూప్ కూడా ఒకటి.

www.vishwasamudragroup.com

## विद्यादानमतः परम – విద్యాదానమతః పరమ్
## విద్యాదానమే అత్యుత్తమ దానం.

సామాజిక సేవా దృక్పథంతో విశ్వసముద్ర గ్రూప్ ప్రారంభించిన సంస్థ చింతా శశిధర్ ఫౌండేషన్. మానవులు పశుపక్ష్యాదులతోను, ప్రకృతితోను మమేకమై స్వయంసమృద్ధితో ఆనందంగా జీవించడానికి ఏర్పడిన ఈ విద్యాశాల సుమారు 250 ఎకరాలలో తమ కార్యకలాపాలను ప్రారంభించింది.

**సంస్థ ప్రధాన లక్ష్యాలు:**

- పేద విద్యార్థుల కోసం అధునాతన బాలుర రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం, నిర్వహణ.
- నిబద్ధత, నైపుణ్యంకల ఉపాధ్యాయ బృందాన్ని ఏర్పరచి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చేయడం.
- ప్రకృతి సమతుల్యతను, జీవవైవిధ్యాన్ని కాపాడడానికి ప్రకృతిసిద్ధమైన భారీ వ్యవసాయ క్షేత్రాలను నిర్మించడం.
- వృద్ధుల కొరకు శాస్త్రీయపద్ధతులలో, రమణీయమైన ఇళ్ళను నిర్మించడం.
- సీనియర్ సిటిజన్స్ గృహాలను శాస్త్రీయంగా మరియు చక్కగా రూపొందించడం.
- అంతరించిపోయే దశలో ఉన్న వివిధ జాతులకు చెందిన దేశీయ గోవులు, ఎద్దులను కాపాడటం కొరకు పశుశాలలను ఏర్పాటుచేయడం.
- యోగా, ప్రకృతివైద్యం కొరకు ఆశ్రమాల నిర్మాణంతో పాటూ, వాటి బోధనకై ఒక కళాశాలను నెలకొల్పడం.

CHINTA SASIDHAR

Foundation

# క్లుప్తంగా NGLS (నంద గోకులం లైఫ్ స్కూల్) గురించి

## విద్యా ప్రణాళిక

విద్యార్థులను ఈ క్రింది ఏడు C లతో బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దడానికి NGLS సంకల్పించింది. అవి..

- Character - నడవడిక
- Competence - యోగ్యత
- Caring - శ్రద్ధతో కూడిన చేయూత
- Confidence - ఆత్మవిశ్వాసం
- Connected - పరస్పరానుబంధం
- Collaborative - పరస్పర సహకారం
- Complete - పరిపూర్ణ వ్యక్తిత్వం

## పాఠ్య ప్రణాళిక

విద్యార్థులలో ఈ ఏడు C లను పెంపొందించడానికి, NGLS ఈ క్రిందివాటిపై దృష్టి సారిస్తుంది. అవి..

- సమగ్రమైన, సముచితమైన పాఠ్య ప్రణాళికలతో విద్యార్థులను క్రమశిక్షణ, నైపుణ్యంకల వ్యక్తులుగా తీర్చిదిద్దడం.
- ప్రతీ సందర్భాన్నీ ఒక జీవితానుభవంగా మార్చుకోగలిగే నేర్పును విద్యార్థులలో పెంపొందించడం.
- విద్యార్థులు మూగజీవాలతో అనుబంధం పెంచుకునేలా ప్రోత్సహించడం. ప్రత్యేకించి, దేశీయమైన ఆవులను, ఎద్దులను ప్రేమగా సాకుతూ తమ ప్రాంగణంలో జరిగే సేంద్రీయ వ్యవసాయంలో పాలుపంచుకునేలా చేయడం.
- పాఠ్యపుస్తకాల అవసరం లేకుండా, ప్రాజెక్టులు చేయిస్తూ విద్య నేర్పే సరికొత్త విద్యాబోధన పద్ధతులతో, విద్యార్థులలో నేర్చుకునేతత్వాన్నీ, భావవ్యక్తీకరణ సామర్థ్యాన్నీ పెంపొందించడం.
- ఎటువంటి భయాలకు అవకాశంలేని పాఠశాల వాతావరణంలో విద్యార్థులలో పఠనాసక్తిని పెంచడం.
- పూర్తిగా ఎయిర్ కండిషన్ చేయబడ్డ పాఠశాలలో, చక్కనిరీతిలో జ్ఞానసముపార్జన ప్రదేశాలను నిర్మించడం.
- ఉన్నత సాంకేతిక విలువలతో తీర్చిదిద్దిన వైఫై క్యాంపస్

## అదనపు ఆకర్షణలు:

- NGLS పాఠశాలలో ఒక్కో గదిలో నలుగురు విద్యార్థులు ఉంటారు. ప్రతీ విద్యార్థికీ ప్రత్యేకమైన స్టడీ టేబుల్, స్టోరేజ్ స్పేస్ ఉంటాయి.
- విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉండడానికి నిపుణులచే సూచించబడిన క్రీడా ప్రణాళిక అమలు చేయబడుతుంది. ఫుట్‌బాల్, లాన్ టెన్నిస్, స్విమ్మింగ్, బాస్కెట్ బాల్, వాలీబాల్, క్రికెట్ ఇలా వివిధ రకాల ఆటలు ఆడుతూ విద్యార్థులు ఉల్లాసంగా గడపవచ్చు.
- సాంస్కృతిక సంపద - మన దేశసంస్కృతి యొక్క ప్రాచీన వైభవాన్ని తెలుసుకుంటూ, అటువంటి వారసత్వానికి చెందినవారమనే వినయపూర్వకమైన గర్వంతో విద్యార్థులు పెరిగేలా కృషి చేయడం.
- కళలు & రూపకల్పనలు
- సంగీతం & నాటకాలు
- విహార యాత్రలు - ప్రతీ సంవత్సరం విద్యార్థులకు, పాఠశాల సిబ్బందికి విహారయాత్రలుంటాయి. నిపుణుల పర్యవేక్షణలో అటవీప్రాంత సందర్శన, అక్కడ రాత్రివేళల్లో చలిమంటల చుట్టూ కూర్చుని కబుర్లు చెప్పుకోవడం మొదలైన వాటిద్వారా ప్రత్యేకమైన అనుభూతులను పొందవచ్చు.
- సువిశాలమైన పచ్చిక బయలు ప్రాంగణం

# NGLS కమ్యూనిటీలో చేరండి

## అడ్మిషన్ వివరములు

- బాలుర కొరకు పూర్తిస్థాయి రెసిడెన్షియల్ పాఠశాల
- పేద విద్యార్థులకు 3వ తరగతి నుండి 12వ తరగతి వరకూ ఉచిత విద్య
- తల్లిదండ్రుల ఉమ్మడి ఆదాయం నెలకు 10,000/-కంటే తక్కువ ఉండాలి
- 2024-25 విద్యాసంవత్సరంలో 3వ తరగతి నుండి 5వ తరగతి వరకూ మొత్తం 150 మంది విద్యార్థులకు ప్రవేశం
- ప్రతీ తరగతికి 2 సెక్షన్‌లు, ప్రతీ సెక్షన్‌కు 25 మంది విద్యార్థులు ఉంటారు
- ప్రతీ విద్యాసంవత్సరంలో ఉన్నత తరగతులు కొత్తగా చేర్చబడుతుంటాయి.
- CBSE ప్రతిపాదితమైన పాఠశాల
- NGLS అడ్మిషన్ బృందం అర్హులైన విద్యార్థుల ఎంపిక ప్రక్రియను చేబడుతుంది. కమ్యూనిటీ ప్రతిపాదించినవారిని, మా భాగస్వామ్య సంస్థలు సూచించినవారిని కూడా పరిగణనలోకి తీసుకుంటుంది.

NANDHA GOKULAM
Life School



## అడ్మిషన్ విధానం:

- అడ్మిషన్ వివరాలు బ్రోచర్స్/సామాజిక మాధ్యమాలు/మా అనుబంధ సంస్థల ద్వారా తెలియజేయబడతాయి
- ఆసక్తి ఉన్న తల్లిదండ్రులు మా వెబ్‌సైట్‌లో కానీ మా భాగస్వామ్య సంస్థల దగ్గర కానీ అందుబాటులో ఉన్న దరఖాస్తు పత్రాలను నింపాలి.
- సంస్థ నిర్ణయించిన తేదీలలో విద్యార్థులు ఆంగ్ల భాష, గణితశాస్త్రాలకు సంబంధించిన ప్రాథమిక పరీక్షలకు హాజరవ్వాలి.
- పరీక్షలు పూర్తయ్యాక ఉత్తీర్ణులైన విద్యార్థుల జాబితా తల్లిదండ్రులకు పంపించబడుతుంది.
- ఎంపిక చేయబడ్డ విద్యార్థులు తమ పరిచయ కార్యక్రమం కోసం అడ్మిషన్ బృందాన్ని కలవాలి
- విద్యార్థుల తల్లిదండ్రులు అవసరమైన ధృవీకరణ పత్రాలను సంస్థకు అందజేయాలి. 2 వారాలలో ధృవీకరణ పూర్తవుతుంది.
- అర్హులైన విద్యార్థుల తుది జాబితా తయారుకాగానే తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వబడుతుంది.
- తల్లిదండ్రులు అవసరమైన దరఖాస్తు పత్రాలను నింపి దాఖలు చేయాలి.
- తల్లిదండ్రులతో ఏర్పాటు చేసే సమావేశంలో, వారి పిల్లల వసతి/ భోజన సదుపాయం/ సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు మొదలైన వివరాలు తెలియజేయబడతాయి.
- ఎంపికైన విద్యార్థులంతా తమ విద్యాభ్యాస కాలానికి ఒక వారం రోజుల ముందుగానే ప్రత్యేక తరగతులకు హాజరవ్వాలి.
- ఈ మొత్తం ప్రక్రియలో తల్లిదండ్రుల వద్దనుండి ఎటువంటి రుసుమూ వసూలు చేయబడదు

సంప్రదించవలసిన చిరునామా

నంద గోకులం లైఫ్ స్కూల్, ఈదగాలి గ్రామం, వెంకటాచలం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా – **524321**
ఫోన్ నెం.: **+91 77299 00556** ఈ-మెయిల్: **info@nglifeschool.com** వెబ్‌సైట్: **hr@nglifeschool.com**